ప్రజాశక్తి

సోమవారం 26 డిసెంబర్ 2022 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

స్ఫూర్తినిచ్చిన తెలుగు రచయితల మహాసభలు

బుద్ధప్రసాద్, జి.వి.పూర్ణచంద్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఘనంగా జరిగాయని స్ఫూర్తిని నింపాయని మహాసభల గౌరవాధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్, ప్రధాన కార్యదర్శి జి.వి.పూర్ణచంద్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాసభలకు దేశ, విదేశాల నుండి 1600 మంది ప్రతినిధులు తరలివచ్చి, తెలుగుభాషా పరిరక్షణ బాధ్యత తీసుకోవాల్సిందిగా జనబాహుళ్యాన్ని ఏకగ్రీవంగా కోరారన్నారు. మనం మాట్లాడే వాడుక భాషే పెను ప్రమాదంలో ఉందని, తెలుగు వాడకంలో ఉంటేనే భాష సజీవంగా ఉంటుందని తెలిపారన్నారు. తెలుగు మహాసభలను ప్రజలకు అందించడంలో తెలుగు పత్రికలు నిర్వహించిన పాత్ర గణణీయమైనదని, ఈసందర్భంగా సంపాదకులకు కృతజ్ఞతలు తెలిపారు. యువ రచయితలు, ఉపాధ్యాయులు ఈసభల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారన్నారు. మహిళా ప్రతినిధులు తమ గళాన్ని ఘనంగా వినిపించారని మారుతున్న సామాజిక పరిస్థితుల్లో రచయితల పాత్ర (మిగతా 6లో)

బాలారిష్టాలు



తపశపూడిలో ఇంటి వద్దకు వెళ్లి వైద్య సేవలందిస్తున్న వైద్యులు

- నెలకు ఒకసారే ఫ్యామిలీ డాక్టర్ సేవలు
- రెండు పిహెచ్‌సిలకు ఒకటే వాహనం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి తీసుకొచ్చిన ఫ్యామిలీ డాక్టర్ విధానానికి బాలారిష్టాలు ఎదురవుతున్నాయి. ఈ విధానంలో గ్రామాల్లో మంచానికి పరిమితమైన వారికి నెలకు ఒక్కరోజు మాత్రమే వైద్యులు పరీక్షించే అవకాశం ఉంటోంది. ఈ నేపథ్యంలో 104 వాహనాల సంఖ్యను పెంచి నెలకు కనీసం రెండు రోజులైనా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వ్యాధి పీడితులు కోరుతున్నారు. కృష్ణాజిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని అక్టోబర్ 21వ తేదీ నుంచి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. 104 వాహన సేవలను ప్రభుత్వం మరింతగా విస్తరించింది. దీనిలో భాగంగానే జిల్లావ్యాప్తంగా ఉన్న 50 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు (పిహెచ్‌సి) సెంటర్లలోనూ రెండో వైద్యుడిని నియమించారు. 104 వాహన వైద్యునితో పాటుగా పిహెచ్‌సికి చెందిన ఒక వైద్యుడు రోజుకు ఒక వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లో సేవలు అందిస్తున్నారు. ఉదయం 10. 30 నుంచి 2 గంటల వరకు అవుట్‌పేషెంట్లకు సేవలందించడంతో బిపి, షుగర్, ఇసిజితోపాటుగా ఇతర వ్యాధులను గుర్తించేందుకు అవసరమైన రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. మంచానికే పరిమితమైన వ్యాధి గ్రస్తులకు సాయంత్రం వేళల్లో సేవలు అందిస్తున్నారు. ఈనెల 23వ తేదీ వరకు దగ్గు, జర్వాలు, ఒళ్ళు నొప్పులు తదితర వ్యాధి పీడితులు జనరల్ పేషెంట్లు 31,755, బిపి పేషెంట్లు 22,222, డయాబెటీస్ (షుగర్) వ్యాధి గ్రస్తులకు 18,056 మందికి, ఇతర వ్యాధులకు సంబంధించి 4,495 మందికి మొత్తం 76,528 మందికి వైద్య సేవలు అందాయి. రోగులకు పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేస్తున్నారు. 110 మంది క్యాన్సర్ వ్యాధి పీడితులతో పాటు పక్షవాతం, ఇతర వ్యాధులతో హెల్త్ క్లీనిక్ వద్దకు రాలేని మరికొంత మంది ఇళ్ళకు వెళ్ళి వైద్య సేవలు అందించారు. ఈ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత ఔట్‌పేషెంట్లకు సేవలందించడంలో రాష్ట్రంలో జిల్లా నాలుగోస్థానంలో నిలిచిందని అధికారులు చెబుతున్నారు. అయితే 33 రోజులు ఓపిని పరిశీలించిన రోజుకు సగటున 2, 392మందికి మాత్రమే సేవలందుకో గలుగుతున్నారు. మండలానికి రోజుకు 96 మందికి మాత్రమే ఈ సేవలు అందుతున్నాయి. నిపుణులైన వైద్యులు నెలకు ఒకరోజు మాత్రమే గ్రామాలకు వెళ్ళడంతో ఎక్కువ మంది రోగపీడితులు ప్రయివేటు ఆసుపత్రులు ఆశ్రయించాల్సి వస్తోందంటున్నారు.

మచిలీపట్నం మండలంలో చిన్నాపురం, తాళ్ళపాలెం గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌సి) ఉన్నాయి. చిన్నాపురం పిహెచ్‌సికి చెందిన 104 వాహనాన్ని రెండు పిహెచ్‌సిల పరిధిలోని 22 గ్రామాల్లో సంచారానికి ఉపయోగిస్తున్నారు. నెలకు ఒకరోజు మాత్రమే విలేజ్ క్లీనిక్‌లలో ఈ విధానంలో సేవలు అందుతున్నాయని రోగులు చెబుతున్నారు. శనివారం తాళ్ళపాలెం పిహెచ్‌సి పరిధిలోని తపశిపూడి విలేజ్ క్లీనిక్‌లో ఈ వాహనం ద్వారా 42 మంది ఔట్ పేషెంట్లకు వైద్యులు సేవలందించారు. మంచానికే పరిమితమైన (మిగతా 6లో)





ఉత్సాహంగా క్రిస్మస్

2024 నాటికి ప్రతి ఇంటికీ కుళాయి

- రూ.1452 .74 కోట్లతో తాగునీటి ప్రాజెక్టులు
- జిల్లా రూరల్ వాటర్ సప్లయ్ ఇంజనీరింగ్ ఆఫీసర్ ఎం.వి.ఎస్ఎస్.రాజు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి కుళాయి అమర్చి తాగునీరు సరఫరా చేస్తామని జిల్లా రూరల్ వాటర్ సప్లయ్ ఇంజనీర్ ఆఫీసర్ ఎం.వి.ఎస్.ఎస్. రాజు చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో మొత్తం రూ. 1452.74 కోట్లతో తాగునీటి ప్రాజెక్టులకు ప్రణాళికలు రూపొందించామన్నారు. కొన్ని వర్కులకు టెండర్లు ప్రక్రియ పూర్తవ్వగా, మరికొన్ని వర్కులకు త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నట్లు చెప్పారు. గ్రామాలకు పరిశుభ్రమైన తాగునీరు సరఫరాకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను ఆయన తెలియజేశారు.

ప్రశ్న: ఇంటింటికి కుళాయి ఎప్పటికి పూర్తవుతుంది?

జవాబు: జిల్లాలో మొత్తం 3,84, 128 గృహాలున్నాయి. 1,85, 335 గృహాలకు కుళాయి కనెక్షన్‌లున్నాయి. 1,85, 339 గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సివుంది.



ఈ పథకంలో ప్రతి వ్యక్తికి రోజుకు సగటున 55 లీటర్లు తాగునీరు సరఫరా చేయాలని లక్ష్యం. జలజీవన్ మిషన్‌లో భాగంగా ఇప్పటికే కొన్ని వర్కులు జరుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ 15 వరకు 31, 665 కనెక్షన్లు ఇచ్చాం. 2024 నాటికి అందరి ఇళ్ళకు కుళాయి కనెక్షన్లు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించాం.

ప్ర: తాగునీటి ప్రాజెక్టుల ప్రతిపాదనలు ఏమిటి?

జ: రూ.1452,74,71,000లతో జిల్లాలో తాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రణాళికలు



రూపొందించాం. రూ. 159,07,01,000 విలువైన 618 వర్కులకు టెండర్లు ప్రక్రియ పూర్తయ్యింది. రూ. 9 కోట్ల 56 లక్షల విలువగలిగిన 131 వర్కులు పూర్తయ్యాయి. రూ. 543, 67, 70, 000 విలువైన వర్కులకు త్వరలోనే ప్రభుత్వం టెండర్లు ఆహ్వానిస్తోంది. మరో రూ. 750 కోట్ల వర్కులకు డిపిఆర్ సిద్ధం చేశాం. ఈ ప్రాజెక్టులతో తాగు నీటి వనరులను వృద్ధి చేయడంతో పాటు కుళాయిలు ఏర్పాటు చేస్తాం.

ప్ర: తాగునీరు కలుషితమవ్వకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: కుళాయిల ద్వారా పరిశుభ్రమైన నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నాం. 15 రోజులకు ఒకసారి ట్యాంకులు తప్పనిసరిగా క్లీన్ చేయాలని చెప్పాం. డ్రెయిన్ల నీరు నీటి పైప్‌ల్లో కలవకుండా పైప్‌లైన్ల లీకేజీలు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని గ్రామ పంచాయతీ అధికారులకు సూచించాం.

'ఆస్తులు సంపాదించాలన్న ఆశ లేదు' 2లో


సభలో మాట్లాడుతున్న వంశీ, పక్కన రాధాకృష్ణ

ఆస్తులు సంపాదించాలన్న ఆసక్తి లేదు : రాధాకృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

విజయవాడ రూరల్ మండలం నున్నలో మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగారావు కాంస్య విగ్రహా ఆవిష్కరణ ఆదివారం జరిగింది. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌లతో కలిసి వంగవీటి రాధా ఆవిష్కరించారు. వంగవీటి మోహన రంగారావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన తనయుడు, మాజీ ఎమ్మెల్యే రాధాకష్ణ మాట్లాడారు. తనకు ఆదాయం గానీ, ఆస్తులు గానీ సంపాదించాలనే ఆసక్తి లేదన్నారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ వంగవీటి రంగా సామాన్యుడు కాదని, ఆయన హత్య 1989 సార్వత్రిక ఎన్నికల్లో ప్రభావం చూపిందని, అప్పటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ఆయనకు పెద్ద సంఖ్యలో అనుచరులు ఉన్నారని తెలిపారు. రంగా తనయుడు వంగవీటి రాధాకష్ణకు భవిష్యత్తులో ఎప్పుడు, ఎక్కడైనా ఉన్నత పదవులు వస్తాయని ఆయన అన్నారు. మోహన రంగా హత్యకు ప్లాన్ చేసిన నిందితులు ఎలా ఉన్నారో ప్రజలకు తెలుసునని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) వ్యాఖ్యానించారు. గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగారావు 41 ఏళ్లు జీవించారని,విజయవాడలో ఆయనకు వెయ్యేళ్ల పేరు ఉందన్నారు. విజయవాడ రూరల్ ఎంపీపీ చెన్ను ప్రశ్నకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు సువర్ణరాజు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యార్కారెడ్డి నాగిరెడ్డి, నున్న సర్పంచ్ కే సరళ, రంగా కాంస్య విగ్రహ దాత కొట్టె రవి, నిడమనూరు సర్పంచ్ శీలం రంగారావు, వైఎస్సార్సీపీ నాయకుడు అంగజాల హనుమా,తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ-నూజివీడురోడ్డులో ట్రాఫిక్ జఠిలం

ప్రజాశక్తి-విజయవాడ రూరల్

విజయవాడ - నూజివీడు ఆర్ అండ్ బీ రోడ్డుపై నున్నలో ట్రాఫిక్ సమస్య తారెత్తిస్తోంది. రోడ్డుపైకి రావాలంటేనే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. 12ఏళ్ల క్రితమే రూ.1050 కోట్లతో ప్రత్యేకంగా బైపాస్ రోడ్డు నిర్మించినా. ఫలితం లేకపోయింది. భారీ వాహనాలన్నీ గ్రామం మీదుగానే రాకపోకలు సాగిస్తు న్నాయి. దీనికితోడు విజయవాడ-నూజివీడు ఆర్ అండ్ బీ రోడ్డు ఇరువైపులా ఆక్ర మణకు గురికావడం, వ్యాపార సంస్థలన్నీ రోడ్డుపైకి వచ్చేయడంతో సమస్య మరింత జఠిలంగా మారింది. చివరకు ఎదురెదురుగా రెండు -ద్విచక్ర వాహనాలు వచ్చినా తప్పుకోలేని పరిస్థితి నెలకొంది. ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాల రద్దీ విపరీతంగా ఉంటోంది. హోటళ్లు టిఫిన్ బండ్ల తోపాటు ఇతర వ్యాపార సంస్థలు రోడ్డుపైనే - వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తుండగా, అక్కడకు వచ్చేవారంతా తమ వాహనాలను నడిరోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. సాక్షాత్తు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుటే ట్రాఫిక్ సమస్య ఉన్నా ఎవరికీ పట్టడం లేదు. పంచాయతీ కార్యాలయం నుంచి కోటకట్ట సెంటర్ వరకు ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేయాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి.. ఇక నాలుగు చక్రాల వాహనాలైతే ఇక అంతే సంగతి. నున్న పరిసర ప్రాంతాల్లో ఇంజనీరింగ్ కాలేజీలు ఉండటంతో ఉదయం ట్రాఫిక్ మరింత ఎక్కువగా ఉంటోంది. ఇప్పటికైనా తగిన నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



పూర్తిస్థాయిలో అందని ఆరోగ్యశ్రీ వైద్యసేవలు

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు బాసటగా నిలుస్తోంది. ఈ పథకం ద్వారా వేలాది మందికి వైద్య సేవలు అందిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా ఏర్పడిన నాటి నుంచి నవంబర్ నెలాఖరు వరకు సుమారు 39,931 మందికి వివిధ రకాల చికిత్సలు అందించారు. ఈ వైద్య సేవలు, థెరపీలు అందించిన ఆసుపత్రులకు దాదాపు రూ. 86.72 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 136 ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలు అందించేవి. ఈ ఏడాది ఏప్రిల్ 4న ఉఎన్టీఆర్ జిల్లాను ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పడిన ఎన్టీఆర్ జిల్లాలో ప్రస్తుతం మొత్తం 98 ఆసుపత్రుల ద్వారా ఆరోగ్య శ్రీ కింద వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ జాబితాలో ఆసుపత్రుల్లో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రులు కూడా ఉన్నాయి. దాదాపు 46 ప్రైవేటు ఆసుపత్రులు, 22 దంత వైద్యశాలలు, ఒకటి ప్రభుత్వ ఆసుపత్రి, 6 కమ్యునిటీ హెల్త్ సెంటర్లు, 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 5లక్షల లోపు ఉన్న బిపిఎల్ కుటుంబాలకు వీటి ద్వారా వివిధ రకాల వైద్య సేవలు అందిస్తున్నారు. గతంలో కంటే ప్రస్తుతం ఎక్కువ రోగాలకు చికిత్సలు చేస్తున్నారు. ఇది వరకు 1059 రకాల సేవలు అందిస్తుండగా అదనంగా 2196 సేవలను ఈ పథకం కింద చేర్చారు. అన్నీ కిపి ఆరోగ్యశ్రీ కింద మొత్తం 3255 రకాల వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే ఆరోగ్యశ్రీ అమలు చేస్తోన్న ఆసుపత్రుల్లో యాజమాన్యానికి, రోగులకు అనుసంధానంగా పని చేస్తున్న ఆరోగ్య మిత్రలు కొరత సమస్యగా మారింది. దీంతో సకాలంలో సేవలు అందడం లేదు. ఆరోగ్యశ్రీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అన్నీ వీరే చూస్తుంటారు. పూర్తి స్థాయిలో లేక పోవడం వల్ల సేవలు అందడంలో జాప్యం నెలకొంటోంది. జిల్లా మొత్తం మీద దాదాపు 198 వరకు ఆరోగ్య మిత్రలు ఉండాల్సి ఉండగా సుమారు 20శాతం వరకు ఖాళీలు ఉన్నట్లు సమాచారం.

డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫీజుకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-అవనిగడ్డ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ బిఏ, బీకాం, బీఎస్సీ 1,3, 5 సెమిస్టర్ పరీక్ష ఫీజు తుది గడువు వచ్చే ఏడాది జనవరి 18 వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి తెలిపారు. ఈ మేరకు ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన తుది గడువునకు సంబంధించి విశ్వవిద్యాలయం ప్రకటన విడుదల చేసిందని చెప్పారు. అపరాధ రుసుంతో జనవరి 25 వరకు ఫీజు చెల్లించవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ కోఆర్డినేటర్ ఆర్.అంకారావు మాట్లాడుతూ గుర్తింపు కార్డు తీసుకొని ఏపీ టీఎస్ ఆన్లైన్ సెంటర్లలో పరీక్ష ఫీజు చెల్లించి అప్లికేషన్ రసీదు పొంది తప్పనిసరిగా వాటిని భద్రపరుచుకోవాలని కోరారు. మొదటి సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 11 నుండి 17 వరకు, మూడో సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 20 నుండి 26 వరకు, ఐదో సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 27 నుండి మార్చి ఆరో తేదీ వరకు జరుగుతాయని కోఆర్డినేటర్ వివరించారు. విద్యార్థినీ విద్యార్థులంతా తప్పనిసరిగా తమ ఐడెంటి కార్డులను డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. 2022లో అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థిని విద్యార్థులు ప్రథమ, ద్వితీయ తతీయ సంవత్సరం వారు కోర్సు మెటీరియల్ ఫీజు రూ.500 ఫీజు కట్టనందున అలాంటి వారికి విశ్వవిద్యాలయం ఏపీ టీఎస్ ఆన్లైన్ సెంటర్లలో ఫీజు చెల్లించి మెటీరియల్ పొందాలని విశ్వవిద్యాలయం మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోఆర్డినేటర్ కోఆరు. కళాశాలకు వచ్చేవారు తమ ప్రవేశ పరీక్ష అప్లికేషన్ రసీదు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు అభ్యాసకుల సహాయ కేంద్రం 7382929812 కళాశాల కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ టి లక్ష్మీనారాయణ, 9440176821, ఆఫీస్ అసిస్టెంట్ ఆదినారాయణరావు 9000436731లను సంప్రదించాలని సూచించారు.

ముగిసిన పాలకమండలి పదవీకాలం

ప్రజాశక్తి-అవనిగడ్డ

ముగిసిన శ్రీలంకమ్మ అమ్మవారి ఆలయ కమిటీ పదవి కాలంలిలి అవనిగడ్డలోని శ్రీలంకమ్మ అమ్మవారి ఆలయ కమిటీ పదవీ కాలం ఆదివారంతో ముగియడంతో ఆలయ ఈవో పి


పాలక వర్గ సభ్యులను సన్మానిస్తున్న ఇఒ

సీతారామయ్య ఆదివారం వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ సభ్యులను ఈవో శేష వస్త్రాలతో సత్కరించారు. ఆలయ అభివృద్ధికి వారు చేసిన సేవలను ఈవో కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ చింతలపూడి బాల భాస్కరరావు(బాలు), కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


అవనిగడ్డలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న పాస్టర్

ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో విశాఖపట్నం చెందిన ఎస్సార్ ఎగ్జిబిషన్‌ని ఆదివారం ఎంపీపీ తుంగల సుమతీదేవి జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్లో ఏర్పాటుచేసిన జెయింట్ వీల్, చైల్డ్ ట్రైన్లు, బ్రేక్ డాన్సర్



షో, పండ్లు, ఫుడ్ స్టాళ్లను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం చదువులతో సతమతమవుతూ తీవ్ర మానసిక ఒత్తిళ్లకు గురయ్యే విద్యార్థులకు ఈ ఎగ్జిబిషన్ మానసిక విల్లాసానికి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, వైసిపి నాయకులు తుంగల అంకారావు, గార్లపాటి గోపి తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి: ఉయ్యూరు

ఉయ్యూరు పట్టణం, మండల పరిధి గ్రామాల్లో ఆదివారం క్రిస్మస్ పండుగ క్రైస్తవులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా



చర్చిలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో నేత్రపర్వంగా అలంకరించారు. శనివారం అర్ధరాత్రినుంచి చర్చిల్లో ప్రేత్యక ప్రార్ధనలు చేశారు. సీబీఎం చర్చి, ఇమ్మానుయేల్ చర్చి, ఆర్సీఎంతో పాటు పలు గ్రా మాల చర్చిల్లో జరిగిన ప్రార్థనలకు పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు. సుగాలీకాల నీ బెతెల్ బాప్టిస్ట్ చర్చిలో సంఘ కాపరి విజయరాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పమిడిముక్కల సీఐ ఎం.కిషోర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్చేసి, సండే స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సండే స్కూల్ నిర్వాహకురాలు కాగి. త మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ సోదరుల ర్యాలీ

ప్రజాశక్తి-చల్లపల్లి

మండలంలో గ్రామ గ్రామీణ క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశ్రాంత డిఎస్పీకే హరి రాజేంద్రప్రసాద్, ప్రముఖ దైవ సేవకులు రెవరెండ్ పాస్టర్ పెరికే దేవదానం హాజరై సందేశం ఇచ్చారు. చల్లపల్లి మండలం పాగోలులో బాప్టిస్ట్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎలైజాపాల్, పాస్టర్లు పాల్గొన్నారు.



కాకాని వెంకటరత్నంకు ఘననివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

కృష్ణాజిల్లాకు చెందిన ప్రముఖ నాయకుడు కీర్తిశేషులు కాకాని వెంకటరత్నం ఆదర్శప్రాయంగా నిలిచారని పలువురు వక్తలు పేర్కొన్నారు.

నుమాన్‌జంక్షన్: కాకాని వెంకటరత్నం తన జీవితంలో ఎంతో ఉన్నత పదవులు అలంకరించి సమాజానికి మంచి సేవలు చేశారని కాకాని ఆశయ సమితి కన్వీనర్ తరుణ్ కాకాని అన్నారు. ఆదివారం


హనుమాన్‌జంక్షన్‌లో

హనుమాన్ జంక్షన్ కాకాని కళ్యాణ మండపంలో కాకాని 50 వర్ధంతి వేడుకలను కాకాని ఆశయ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సభకు తరుణ్ కాకాని అధ్యక్షత వహించి మాట్లాడారు. ముఖ్య అతిథిగా అద్దంకి మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ ఉక్కు కాకాని మరణించి 50 సంవత్సరాల అయినప్పటికీ నేటికీ ఆ నాయకుడ్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాతూరి నాగభూషణం మాట్లాడారు. అనంతరం కాకాని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకష్ణారావు, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్ట్ కాకాని వెంకటేశ్వరరావు (బాబు), మాజీ జడ్పిటిసి సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, జనసేన నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు,తెలుగుదేశం నాయకులు తుమ్మల జగన్, సగ్గూరు మిల్క్ సొసైటీ ప్రెసిడెంట్ పుసులూరి నాగమణి తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** గన్నవరం ప్రాంతాభివద్ధికి ఎనలేని కషిచేసిన వారిలో కాకాని వెంకటరత్నం ముఖ్యులని, ఈ ప్రాంతంలో తనదైన ముద్ర వేశారని ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టి. ఎస్. ఆర్. కె ప్రసాద్ తెలిపారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఉక్కు కాకాని వెంకటరత్నం 50వ వర్ధంతి వేడుకలు గన్నవరం సహకార సంఘ భవనం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వెలివెల సీతారామయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పిన్నమనేని కోటేశ్వరరావు వంటి మహా నాయకుల విగ్రహాలను గన్నవరంలో ఏర్పాటు చేయడం తన అదష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జాస్తి శ్రీధర్, గూడపాటి త్రివేది, కాసరనేని గోపాలరావు, జాస్తి వెంకయ్య, కాసరనేని రంగబాబు, జాస్తి వెంకట కష్ణారావు తదితరులు పాల్గొన్నారు. తొలుత కాకాని వెంకటరత్నం విగ్రహంతో పాటు మాజీ ఎమ్మెల్యే వెలివెల సీతారామయ్య, పిన్నమనేని కోటేశ్వరరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


ఉయ్యూరు మండలం ఆకునూరులో

ఉంగుటూరు మండలం ఆకునూరులో గ్రామ ఉపసర్పంచ్ వరప్రసాద్, శ్రీనివాసరావు నివాళు లర్పించారు. **ఉయ్యూరు:** కాకాని వెంకటరత్నం 50 వ వర్ధంతి పురస్కరించుకుని ఆయన స్వగ్రామమైన ఆకునూరులో ఆదివారం గ్రామ ఉపసర్పంచ్ కాకాని వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పలువురు అభిమా నులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. టీడీపీ నాయకుడు కాకాని శ్రీనివాసరావు మాట్లాడారు. విజయవాడ బెంజి సర్కిల్లో తొలగించిన కాకాని విగ్రహాన్ని పున:ప్రతిష్టించి ఆప్రాంతాన్ని కాకాని వెంకటరత్నం సర్కిల్‌గా పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. కాకాని ఆకునూరు వాస్తవ్యుడు కావడం గ్రామానికే గర్వకారణమని సర్పంచ్ గోలి వసంతకుమార్ అన్నారు. కాకాని వెంకటేశ్వరరావు, వడ్లమూడి త్రినాధ్, కాకాని రామచంద్రరావు పలువురు గ్రామస్తులు కాకాని విగ్రహంవద్ద నివాళులర్పించారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు

ప్రజాశక్తి - పెనమలూరు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)తరపున మీడియా కో ఆర్డినేటర్ మలినేని ఠాగూర్ ఆధ్వర్యంలో చైతన్య స్రవంతి కార్యక్రమం పేరిట పెనమలూరు హైస్కూల్‌లో 400 మందికి ఉచితంగా కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించారు. సుమారు 50 మంది విద్యార్థులకు సుమారు రూ.లక్ష ఉపకార వేతనాలను అందించారు. అనంతరం రైతులకు ఉచితంగా పవర్ స్ప్రేయర్లు, రక్షణ పరికరాలను అందించారు. వికలాంగులకు



ట్రైసైకిళ్ళు అందించారు. ఈ సందర్భంగా మలినేని ఠాగూర్ మాట్లాడుతూ పెనమలూరు ప్రాంత అభివృద్ధికి, పెనమలూరు హైస్కూల్ అభివృద్ధికి కావాల్సిన సౌకర్యాలను కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి, ఛైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, తానా చైతన్య స్రవంతి కో ఆర్డినేటర్ సునీల్ పాంత్ర, తానా కార్యదర్శి సతీష్ వేమూరి, తానా చైతన్య స్రవంతి కో ఆర్డినేటర్ సునీల్ పంచుమర్తి, శ్రీనివాస్ ఓరుగంటి, జోగేశ్వరరావు పెద్దిబోయిన, అనిల్ వీరమాచినేని తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పరిస్థితులపై అధ్యయనం చేయాలి

ప్రజాశక్తి - పెనమలూరు

రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులపై అధ్యయనం



మాట్లాడుతున్న ఆర్.రఘు

చేయాలని సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షుడు ఆర్. రఘు అన్నారు. ఆదివారం తాడిగడప డొంకరోడ్డులోని వి. ఎల్. విజ్ఞాన కేంద్రంలో భగత్‌సింగ్ ఓపెన్ స్టడీసర్కిల్ కమిటి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్. రఘు లౌకిక రాజ్యాంగంపై దాడి అనే అంశం మీద ప్రసంగించారు. రాజకీయ, సామాజిక పరిస్థితులను అధ్యయనం చేయడంతో పాటు వాటిపై చర్చలు జరిపి అవగతం చేసుకవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నెలా ఆయా అంశాలపై స్టడీసర్కిల్ ద్వారా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల యుటిఎఫ్ ప్రెసిడెంట్ ఆర్. షరీఫ్, కార్యదర్శి బి. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న పేర్ని నాని

ఎబిలిటీ పాఠ్య పుస్తకాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

ప్రతి సంవత్సరం 8వ తరగతి విద్యార్థులకు జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ ఆఫ్ మెరిట్ స్కాలర్షిప్ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే నిమిత్తం ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు రూపొందించిన మెంటల్ ఎబిలిటీ టెస్ట్ కు సంబంధించి, ప్రభుత్వ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయుటకు తయారు చేసిన పుస్తకములను ఆదివారం మచిలీపట్నం శాసన సభ్యులు శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు రూపొందించిన మెటీరియల్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందనీ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని, పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులందరూ కషి చేయాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.ఎ.ఉమా మహేశ్వర రావు, మచిలీపట్నం నగరశాఖ గౌరవాధ్యక్షులు టి.వి.రఘుకాంత్, ప్రధాన కార్యదర్శి ,సి.హెచ్. రాజా శ్రీధర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు స్పందన కార్యక్రమం


ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించొచ్చునని పేర్కొన్నారు.

పల్లెవెలుగు బస్సులతో నాన్ స్టాఫ్ సర్వీసులా?

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఏపిఎస్‌ఆర్టిసి మచిలీపట్నం డిపో నుండి విజయవాడకు వెళ్ళే పల్లెవెలుగు బస్సుల టికెట్లతో అధిక ఛార్జీలు వసూలు చేస్తుండటంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. పల్లె వెలుగు బస్సులకు నాన్ స్టాప్ బస్సు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. నిత్యం ఏదో సమయంలో పల్లె వెలుగు ప్యాసింజర్ బస్సులను నాన్ స్టాప్ బస్సుల ఛార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికులను మోసం చేస్తున్న సంఘటనలు చోటు


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
MACHILIPATNAM
001091 11 Dec 2022 18:36:41
V161/5 PLVG LUG TKT
MACHILIPATNAM - VIJAYAWADA
మొత్తం: ₹ 15.00
DRI NO:359913 COND NO:359913
KMs:75.0 EPOS:0520000309
VEHICLE NO: AP16TF8787
NOT TRANSFERABLE
V2.3.0

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
MACHILIPATNAM
001092 11 Dec 2022 18:36:55
V161/5 PLVG PSGR TKT
MTM - VJA
A 1 x 90.00 = ₹ 90.00
మొత్తం : ₹ 90.00
DRI NO:359913 COND NO:359913
KMs:75 EPOS:0520000309

చేసుకుంటున్నాయి. ఎక్స్ ప్రెస్ బస్సులు, ప్యాసింజర్ బస్సులలో ప్రయాణికులకు అందించే సేవలు, సౌకర్యాలను బట్టి టికెట్టు వెల నిర్ధారిస్తారు. అయితే ఎలాంటి సౌకర్యాలు లేకుండా పల్లె వెలుగు బస్సులకు (ప్యాసింజర్) అధిక ఛార్జీలు వసూలు చేస్తుండటంపై విమర్శలున్నాయి. ప్రయాణికులకు సౌకర్యం అందించాల్సిన ఆర్టీసి ఆదాయం మార్గాల అన్వేషణలో పల్లెవెలుగు బస్సులను నాన్ స్టాప్ బోర్డులు తగిలించి ఎక్స్ ప్రెస్ బస్సులులా తిప్పుతూ ఆదాయం సమకూర్చుకుంటోంది. ప్యాసింజర్ టికెట్ రూ.90, లగేజీ టికెట్ రూ.15 మొత్తం టికెట్ వెల విజయవాడకు రూ.105 వసూలు చేస్తున్నారు. నిజంగా ప్రయాణికుల రద్దీ దృష్ట్యా అనుకుంటే వసూలు చేసిన లగేజీ టికెట్ ఛార్జీ ప్రయాణికుడికి రాయితీ కల్పించి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించింది తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



అవనిగడ్డలో స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ


లయన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు అధ్యక్షుడు సత్యకిషోర్ ఆధ్వర్యంలో ఆయన తండ్రి సుగ్గున వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం 20వ వార్డు ఇమ్మానుయేల్ చర్చిలో క్రైస్తవ సోదరులకు స్వీట్లు, కేక్, బిస్కట్లు అందజేశారు. వార్డు కౌన్సిలర్ పంద్రాజు సుధారాణి, చిరంజీవి, క్లబ్ సభ్య లు సుధాకర్, పూరకిషోర్, రామ్మోహనరావు, న్యాయవాది చంటిబాబు తదితరులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.


స్వీట్లు పంపిణీచేస్తున్న నిర్వాహకులు

పేకాట శిబిరాలపై ఉక్కుపాదం

ఘంటసాల : పేకాట, జూదాలు ఆడేవారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఘంటసాల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాసు హెచ్చరించారు.ఘంటసాల మండలం పాపవినాశనం శివార్లలో జూదం ఆడుతున్నట్లు ఎస్ఐ శ్రీనివాసుకు అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసు సిబ్బందితో కలిసి ఎస్ఐ ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రూ. 1510ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆదివారం సాయంత్రం ఘంటసాలపాలెం శివార్లలో జూదం ఆడుతున్నట్లు అందిన సమాచారంతో పోలీసు సిబ్బందితో ఎస్ఐ ఆకస్మిక దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రూ. 2280ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వాడవాడలా క్రిస్మస్








క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం మండల కేంద్రంలోని చర్చిలలో టిడిపి యువ నాయకుడు, కుమ్మరి యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మిన కోటేశ్వరరావు క్రైస్తవ సోదరులకు వెజిటబుల్ బిర్యాని అల్పాహారంగా పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-వత్సవాయి :** వత్సవాయి మండలం పెంటేలవారిగూడెం గ్రామం ఎస్సీ కాలనీ ఆర్.సి.యం చర్చిలో విమలాభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. విమలభాను ఫౌండేషన్ ద్వారా చర్చికి మైక్ సెట్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య కోశాధికారి వడ్డే సీతమ్మ, వైస్ ఎంపీపీ కాటేపల్లి రామలక్ష్మి, కాటేపల్లి రవి, ఉప సర్పంచ్ మండి రమాదేవి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** కంచికచర్ల చెవిటికల్లు రోడ్డులో గల ఆర్సీయం చర్చిలో, అరుంధతీ కాలనీ, ఇందిరా కాలనీ, వసంత కాలనీనల్లోని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కీసర, పరిటాల, మోగులూరు, గొట్టుముక్కల, పేరకలపాడు, చెవిటికల్లు, గనిఆత్కూరు, కొత్తపేట తదితర గ్రామాల్లో చర్చిలను ప్రత్యేకంగా అలంకరించారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని క్రిస్టియన్‌పేటలో క్రిస్మస్ కేక్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కట్ చేశారు. డ్వాక్రా పొదుపు సంఘాల వారు ఏర్పాటు చేసిన బహుమతులను ఉదయభాను అందజేశారు. షేర్‌మహమ్మద్‌పేట గ్రామంలో మార్తి ముక్తేశ్వరరావు, కిషోర్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్‌ను మాజీ మంత్రి నెట్టెం రఘురాం, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్, తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్ల రామకృష్ణ, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి మాడుగుల సురేష్ కట్ చేశారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ పరిసర ప్రాంతాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఎల్‌ఎ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్సి మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. విద్యాధరపురం ఫిల్ దేల్ఫియా ఏజి చర్చిలో జరిగిన వేడుకలలో పాల్గొని దైవ సేవకులు బ్రదర్ జకబ్ పి చార్లెస్ ద్వారా దేముని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాసకుమార్, పొదిలి చంటిబాబు, మేళం చిన్నా, సలీం ఫర్వాజ్, అల్లం పూర్ణ చంద్రరావు, యరజర్ల మురళి తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పాల్గొని ప్రార్ధనలు నిర్వహించారు. న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులతో కలిసి క్రిస్మస్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు మరియు కార్యదర్శి సాయి వినయ్‌ని సిస్టర్ పెండెం శాంతి, జ్యోతి సిస్టర్, బ్రదర్ రవి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు భోజనాలు, గిఫ్ట్ బాక్సులు, పండ్లు పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులు కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. కేతనకొండ గ్రామంలోని గ్రేస్ మినిస్టర్స్ చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సంబరాలు ఫాదర్ ఎలీషా నిర్వహణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీవైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, ఇబ్రహీంపట్నం ఎంపిపి పాలడుగు జ్యోత్స్న, తహశీల్దార్ సూర్యారావు, కొటికలపూడి సొసైటీ చైర్మన్ సయ్యద్ జానీ, వైసిపి నాయకులు పాలడుగు దుర్గాప్రసాద్, గరికపాటి రాంబాబు, వెంకట్రావు, ఇబ్రహీంపట్నం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు హాఫిజ్ ఖాద్రీ అబ్రహం పాల్గొన్నారు. ఫెలోషిప్ చర్చ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్, పిసిసి కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, చిలుకూరు గ్రామ సర్పంచ్ గొంది సురేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి అక్కల ప్రసాద్, ఎమ్ఏకె జిలానీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: మండల కేంద్రంలోని కాలనీలో రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-తిరువూరు:** ఐడియాస్ సేవా సంస్థలో 30 మంది చిన్నారులకు చిట్టెల గ్రామానికి చెందిన రేలంగి శ్రీను, విజయ నూతన వస్త్రాలు అందించారు. మునుకుళ్ల చర్చి సంఘం నిర్వాహకులు పిల్లలకు అన్నదానం చేశారు.













నిబంధనల పేరుతో పింఛన్లు తొలగింపు

ప్రజాశక్తి-వన్‌టౌన్

నిబంధనల పేరుతో పేద, వితంతు, వికలంగుల పెన్షన్లను తొలగింపునకు ప్రభుత్వం కుట్రలు పన్నుతోంది. అవ్వా తాతలకు రూ.3 వేలకు పింఛను పెంచి ఇస్తానని పాదయాత్ర సందర్భంగా చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక ప్రతి ఏడాది రూ.250 పెంచుకుంటూ పోతానని మాట మార్చి పెన్షనర్లను మోసగించారు. ఈ క్రమంలో నిబంధన పేరుతో వితంతు, వికలాంగ పెన్షన్లను తొలగించేందుకు సిద్ధమైంది. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలలో చెప్పిన నవరరత్నాలు ఒక్కొక్కటిగా రాలిపోతున్నాయని విమర్శిస్తున్నారు. ప్రభుత్వం మంత్రులు, ఎమ్మెల్యేలను గడపగడపకు తిరిగి ఎవరికి ఏ పథకాలు అమలు అయ్యాయో లేదో తెలుసుకోవాలని ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యక్రమం నీరుగారిపోతోంది. గడపగడపకు వెళ్లి పెన్షన్లు తొలగించారని పింఛనుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఏళ్ల తరబడి పెన్షన్లు తీసుకుంటున్న వారి పెన్షన్లు తీసేస్తామని నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో పలువురు తమ అభిప్రాయాలను 'ప్రజాశక్తి'తో పంచుకున్నారు.



ఎక్కువ స్థలం ఉందని
బోని రామలక్ష్మి, 50వ డివిజన్

పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ కొండ ప్రాంతంలో నివాసం వుంటాను. తాను గత మూడేళ్లుగా పెన్షన్ తీసుకుంటున్నాను. అయితే కొండ మీద తనకు 20 గజాల స్థలంలో ఇళ్లు ఉంటే ఎక్కువ స్థలం ఉందనే వంకతో తన పెన్షన్ తొలగింపు కోసం ఇటీవల నోటీసు ఇచ్చారు. ఇది అన్యాయం. అధికారులు సరైన విచారణ చేసి పెన్షను వచ్చే విధంగా సహకరించాలి.

విద్యుత్ బిల్లులు ఎక్కువ వస్తుందని
సయ్యద్ గుల్జార్, పశ్చిమ నియోజకవర్గం



పశ్చిమ నియోజకవర్గంలో తాను అద్దె ఇంట్లో నివాసం వుంటున్నాను. భర్త చనిపోవటంతో వితంతు పెన్షన్ పెన్షన్ తీసుకుంటున్నాను. అయితే కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందనే సాకుతో అధికారులు తమ పెన్షన్ తొలగిస్తామంటూ నోటీసులు ఇచ్చారు. కరెంటు బిల్లుకు, పెన్షన్‌కు సంబంధం ఏమిటి. ఒక నెల ఎక్కువ వస్తుంది, మరో నెల తక్కువ వస్తుంది. భర్త చనిపోవటంతో జీవనం కష్టతరంగా గడుపుతున్నాను. అధికారులు తన పెన్షన్ తొలగించకుండా ఇవ్వాలని కోరుకుంటున్నాను.

కరెంటు మీటర్లు ఎక్కువ ఉన్నాయని
షేక్ తాహేరున్నీసా, మహంతిపురం



నేను 50వ డివిజన్ మహంతిపురంలో నివాసం వుంటున్నాను. భర్త చనిపోవటంతో వితంతు పెన్షన్ తీసుకుంటున్నాను. ఇంట్లో విద్యుత్ మీటర్లు ఎక్కువ ఉన్నాయని, కరెంటు ఎక్కువ వస్తోందంటూ పెన్షన్ తొలగిస్తామంటూ సచివాలయ అధికారులు నోటీసులు ఇచ్చారు. పెన్షన్ డబ్బులు మందులకు ఉపయోగించుకుంటున్నాను.

కార్డులో పేరు తీసేశారు
ఆకుల వెంకట సుబ్బమ్మ, మహంతిపురం



నేను మహంతిపురంలో ఉంటాను. నాకు మాటలు రావు. 15 ఏళ్లుగా పెన్షన్ తీసుకుంటున్నాను. కుమారుడు కార్డులో ఉన్న నన్ను తొలగించారు. దాంతో కార్డులో పేరు లేదని పెన్షన్ తొలగింపుకు నోటీసు ఇచ్చారు. సంబంధిత అధికారులు పెన్షన్ వచ్చే విధంగా చూడాలి.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నియోజకవర్గ యాదవ సం క్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక స త్య బిఈడి కాలేజీలో పోలీస్ రిక్రూట్ మెంట్ పై అవగాహన సదస్సు నిర్వహించి స్టడీ మెటీరియల్ అందజేశారు. ప్రతి ఒక్కరు సామరస్య పూర్వక పోటీ తత్వాన్ని అలవర్చుకొని ప్రణాళిక బ ద్ధంగా చదివినట్లయితే ఉద్యోగ అన్వే షన్లో తప్పక తమ లక్ష్యాన్ని సాధిస్తారని సంక్షేమ సంఘం అధ్యక్షులు, న్యాయ వాది వాకదాని లక్ష్మినారాయణ అన్నా రు. నిర్దిష్ట ప్రణాళిక బద్దంగా కష్టించి చదివి ప్రతి ఒక్కరు ఉద్యోగం సాధిం చాలని యువతను కోరినారు, పోలీస్ సెలక్షన్స్ కు ప్రిపేర్ అవుతున్న యువత కు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉప యోగపడుతుందని ముఖ్య అతిథిగా తేళ్ల గోపీనాథ్ తెలిపారు. ఈకార్యక్ర మంలో సంక్షేమ సంఘం గౌరవ అధ్య క్షులు అనంత గోపాలరావు, కోశాధికారి కందుల విజయకుమార్, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రాంబాబు, ముత్తయ్య, నరసింగ్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పోటీ పరీక్షలకు ఉచిత స్టడీ మెటీరియల్

ప్రజాశక్తి-చల్లపల్లి.

దాతల ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుని పోటీ పరీక్షల్లో రాణించాలని చల్లపల్లి ఎస్ఐ సందీప్, మిలటరీ హవల్దార్ నరహరశెట్టి అర్జున్ సారధి అన్నారు. ఏపీ సెక్రటేరియట్ న్యాయశాఖ సహాయ కార్యదర్శి వెలగపల్లి వెంకటేశ్వరరావు అందించిన స్టడీ మెటీరియల్‌ను పోటీ పరీక్షలు సన్నద్ధమవుతున్న 30 మందికి ఎస్ఐ, మిలటరీ హవల్దార్‌లు శనివారం రాత్రి పంపిణీ చేశారు. పోటీ పరీక్షలకు తయారయ్యే విధానాన్ని అభ్యర్థులకు సూచించారు. ఏపీ సమత చైతన్య వేదిక కన్వీనర్ దాసి సీతారామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు, ప్రముఖ విద్యావేత్త, విజయక్రాంతి విద్యా సంస్థల



మెటీరియల్‌ను అందజేస్తున్న ఎస్ఐ సందీప్

కరస్పాండెంట్ దుట్టా శివరామప్రసాద్ తదితరులు మాట్లాడారు. తొలుతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఇటీవల లోయలో పడి మరణించిన 16 మంది సైనికులకు ఆత్మశాంతి కోసం 2 నిముషాలు మౌనం పాటించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి కోడూరు

కోడూరు మండలం ఉల్లిపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మచిలీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి ఐ.కిషోర్ ఆదివారం అకస్మికంగా తనిఖీ చేశారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆర్‌డిఒ

రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా రైతులు తాము ఎదుర్కొంటున్నఇబ్బందులు ఆర్డీఓకు వివరించారు. సిబ్బంది ఖచ్చితంగా అనంతరం స్వతంత్ర పురం రైస్ మిల్ వద్ద ధాన్యం కొనుగోలు విధానంపై వివరాలు సేకరించారు. వీరి వెంట కోడూరు మండల తాసిల్దార్ ఎస్.కె. లతీఫ్ పాషా, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

వెంకమ్మ ఆలయంలో ఉత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులోని శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మ వారి దేవస్థానం సంక్రాంతి జాతర మహోత్సవాలకు ముస్తాబవుతోంది. జనవరిలో సంక్రాతి సందర్భంగా ఐదురోజులపాటు ఉత్సవాలు జరగనున్నాయి. రంగులతో అమ్మ వారి ఆలయం ముస్తాబయ్యింది. ఆలయ చైర్మన్ బోయిన భాను, ఇ ఓ లోకేశ్వరి, పాలక మండలి సభ్యుల పర్యవేక్షణలో ఆలయం సిద్ధం అవుతోంది. సంక్రాతి ఉత్సవాలకు ఉమ్మడి కృష్ణాజిల్లా నలుమూలల నుంచి యాత్రికులు రానున్నారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చైర్మన్ భాను తెలిపారు.



ముస్తాబైన ఆలయం



మట్టిని తరలించుకుపోయిన దృశ్యం

సూరంపల్లిలో పోలవరం గట్లు మాయం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం బైపాస్ పేరుతో సూరంపల్లి ఏరియాలోని పోలవరం గట్లు మాయం అవుతున్నాయి. రాత్రీ పగలూ తేడా లేకుండా లారీల్లో మట్టిని తీసుకుపోతున్నారు. ప్రయివేటు వెంచర్లు, స్థలాలకు తరలిస్తున్నారు. అనుమతుల సంగతి మాత్రం అడగొద్దంటున్నారు. పోలవరం ఇరిగేషన్ అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదు. అక్రమార్కుల పరిస్థితి ఆడింది ఆట పాడింది పాట అన్నట్టుగా తయారైంది. మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా మట్టిని అమ్మేసుకుని జేబులు నింపుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారనే విమర్శ ఉంది. ఈ విషయం గ్రామస్థాయి మండల స్థాయి అధికారులకు తెలిసిన పెద్ద వాళ్లతో మనకెందుకులే అని వదిలేస్తున్నారు. ఇప్పటికే లక్షలాది రూపాయల మట్టి తరలించినట్లుగా సంబంధిత ప్రదేశాన్ని పరిశీలించిన ఎవరికైనా అర్ధమవుతుంది. అధికారులకు మాత్రం తెలియనట్లుగా ఉంది మైనింగ్ శాఖకు సంబంధించిన విజిలెన్స్ అధికారులు మట్టి తరలింపుపై దాడులు నిర్వహిస్తున్న ఒక్కసారి అని కూడా పట్టుకోవడం లేదు. ఎలాంటి మైనింగ్, ఇరిగేషన్ అనుమతులు గాని లేని లారీలు మట్టిని తరలించుకుపోతుంటే సంబంధిత శాఖ అధికారులకు మాత్రం వట్టీ పట్టనట్లుగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఒకచోట మట్టి తరలింపుకు అనుమతులు తీసుకొని వేరొకచోట ఉన్న మట్టిని తరలిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారనే విమర్శ ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అక్రమ మట్టి తరలింపు పై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్‌చేస్తున్నారు. కొండపావులూరు, ముదిరాజుపాలెం సమీపంలో పోలవరం కాలువ కట్టలపై ఉన్న మట్టి అక్రమ తరలింపు నిరాటంకంగా సాగిపోతోంది.

రూరల్ వీఆర్వోల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులో మండల స్థాయిలో వి ఆర్ఒల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. రూరల్ మండలం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘానికి గౌరవ అధ్యక్షులుగా మానికొండ నాగేంద్రబాబు, మండల అధ్యక్షులుగా ప్రసాదంపాడు వీఆర్వో ఎంవీ ఎన్ చక్రధరరావు, ప్రధాన కార్యదర్శిగా గొల్లపూడి వీఆర్వో కె.రమేష్ నాయుడు, కోశాదికారిగా గూడవల్లి వీఆర్వో బీ.అరుణ దేవి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావు, సహయ కార్యదర్శిలుగా రాధాకృష్ణ, శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.



ఉత్సాహంగా కెఆర్‌యు అంతర కళాశాలల అథ్లెటిక్స్

పురుషులు, మహిళల చాంఫియన్ వికాస్ బీపీఈడీ కాలేజీ..రెండో స్థానంలో జాకీర్ హుస్సేన్, ఏజీ అండ్ ఎస్‌జీ సిద్ధార్థ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

కృష్ణా విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజియేట్ (కెఆర్‌యుఐసి) అథ్లెటిక్స్ పురుషుల, మహిళల ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను నున్నలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (బిపిఇడి) కైవసం చేసుకుంది. ఇబ్రహీంపట్నంలోని జాకీర్ హుస్సేన్ కాలేజీ, ఉయ్యూరులోని ఎజి అండ్ ఎస్‌జి సిద్ధార్థ కళాశాలల జట్లు వరుసగా పురుషులు, మహిళల్లో వరుసగా రెండో స్థానంలో నిలిచాయి. వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో పురుషులు, మహిళలకు రెండు రోజుల పాటు అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు ఉయ్యూరులోని ఏజీ అండ్ ఎస్‌జీ సిద్ధార్థ కాలేజీలో నిర్వహించారు. ఆ పోటీలు శనివారం విజయవంతంగా ముగిశాయి. వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పురుషుల జట్టు అన్ని ఈవెంట్లలో రాణించి 64 పాయింట్లతో కృష్ణా యూనివర్శిటీ చాంఫియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. మహిళ జట్టు 68 పాయింట్లతో ఆ విభాగం టైటిల్‌ను దక్కించుకుంది. పురుషుల విభాగంలో జాకీర్ హుస్సేన్ కళాశాల 38 పాయింట్లు సాధించగా, ఏజీ అండ్ ఎస్‌జీ సిద్ధార్థ మహిళల జట్టు 46 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచాయి. విజేతలు, రన్నరప్‌లకు ఎజి అండ్ ఎస్‌జి సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వికాస్ బిపిఇడి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి రాజు వ్యక్తిగత పతకాలు, ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కెఆర్‌యుఐసి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి.రత్నబాబు, రఘురామ్, ఫిజికల్ డైరెక్టర్లు డి.బాలకృష్ణ, రావిచెర్ల రఘురామ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వితంతు మహిళకు కుట్టు మిషన్ అందజేత

ప్రజాశక్తి-గన్నవరం

బీ కే ఆర్ సేవా సంఘం ఛైర్మన్ కానూరి శేష మాధవి ద్వారా కుట్టు మిషను శిక్షణ తీసుకున్న వితంతు మహిళ సిలారపు దివ్యకు భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు



కుట్టుమిషన్‌ను అందజేస్తున్న ఎం.వెంకయ్యనాయుడు

వెంకయ్యనాయుడు చేతుల మీదుగా ఆదివారం కుట్టు మిషన్ అందించారు. భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న దివ్యకు ఆసరాగా నిలవాలనే ఉద్యేశ్యంతో కుట్టు మిషను అందచేశామని శేషమాధవి చెప్పారు. ఈ కార్యక్రమంలో చిగురుపాటి కుమారస్వామి, నాదెండ్ల మోహన్, శేషుబాబు,అప్పల ఆనంద్, కే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు రాష్ట్ర మహాసభ పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ

సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఈ మహాసభ పోస్టర్‌ను



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జనవరి 2,3,4 తేదీలలో మహాసభలు జరుగుతాయని తెలిపారు. పట్టణంలోని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా కోరారు. సిఐటియు పట్టణ కార్యదర్శి టీ లక్ష్మణరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ కొండ, నాయకులు ఉమ్మలేటి నాగ సురేష్ తదితరులు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి గుడ్లవల్లేరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం కొండలమ్మ అమ్మవారిని ఆదివారం అత్యధిక సంఖ్యలో యాత్రికులు దర్శనం చేసుకున్నారు. వివిధ గ్రామాల నుంచి 8000 మంది భక్తులు అమ్మవారి దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి వారి ముక్కుబడులను తీర్చుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. వారికి ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



పాదచారులకు రక్షణ కరువు

- పుట్‌పాత్‌ల నిర్మాణాలపై ఉదాసీనత
- నగరంలో భారీగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ



ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి: విజయవాడ నగరంలో పాదచారులకు రక్షణ కరువైంది. దీంతో ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ప్రతి సంవత్సరం వాహనాల రద్దీ పెరగడం వల్ల ప్రమాదాల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది.నగరంలో రద్దీగా ఉండే ఏలూరు రోడ్డు, బందరు రోడ్డు, బీఆర్‌టీఎస్ రోడ్డు, బీసెంట్ జంక్షన్‌ల వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. జన సంచారం కలిగిన ప్రధాన జంక్షన్‌లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో పాదచారులు రద్దీగా ఉండే రోడ్‌లను దాటడం గగనంగా మారుతోంది. దీంతో వారి ప్రాణాల ప్రమాదంలో పడుతున్నాయి. ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో రద్దీగా ఉండే జంక్షన్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు ప్రాధాన్యత పెరుగుతోంది. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ఉంటే ఇన్ని ప్రమాదాలు చోటు చేసుకునేవి కాదనే అభిప్రాయం పాదాచారుల్లో వ్యక్తం అవుతోంది. బందరు రోడ్డుతో పాటు ఏలూరు రోడ్డు ఇతర ప్రధాన రహదారుల్లో ముఖ్యమైన కూడళ్లలో జీబ్రా క్రాసింగ్ లైన్‌లు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోవడం లేదు. మితిమీరిన వేగంతో క్రమ శిక్షణా రాహిత్యంతో వాహనాలను నడుపుతుండటం వల్ల తరచుగా పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. చిన్నపాటి ప్రమాదాలు జరగకుండా పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విఎంసి నగరంలో వివిధ చోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నగరంలోని వివిధ కూడళ్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలా రోజుల నుంచి ఉన్నప్పటికీ వాటిని అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఎన్‌హెచ్-65 జాతీయ రహదారి నగరం గుండా ప్రయాణిస్తుంది. రాణిగారి తోట నుంచి బెంజి సర్కిల్‌కు ముందు వచ్చే స్క్రూ బ్రిడ్జి వరకు ఇది సాగుతుంది. ప్రధాన రహదారి కావడం వల్ల వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మితి మీరిన వేగంతో ప్రయాణిస్తుంటాయి. భారీ వాహనాలు కూడా రవాణా సాగిస్తుంటాయి. రాణిగారి తోటతో నుంచి రామలింగేశ్వర నగర్ వరకు ఉన్న ప్రాంతాలన్నీ ఈ జాతీయ రహదారి పక్కనే ఉన్నాయి. వేల సంఖ్యలో ఈ ప్రాంతపు వాసులు నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిని దాటుకొని వెళ్లాల్సి వస్తోంది. జాతీయ రహదారిని కలిపే పశువుల ఆసుపత్రి జంక్షన్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. కానీ అటు అధికారులు, ఇటు పాలకులు దీనిని పెడచెవిన పెట్టడంతో ప్రాణాలు అరచేతిలో వాహనాల మధ్య పెట్టుకొని రోడ్డును క్రాస్ చేయాల్సిన దుస్థితి నెలకొంది.

తెలుగులో గేమ్ ఆఫ్ లైఫ్ పుస్తకాలు విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గ్లోబల్ ప్లే అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ హౌస్ తెలుగులో క్లాసిక్ గేమ్స్ మోనోపోలి, గేమ్ ఆఫ్ లైఫ్‌ను తెలుగులో పుస్తకాలను విడుదల చేసినట్లు సంస్థ డైరెక్టర్ లలిత్ పి. ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగులో ఎండ్ టు ఎండ్ గేమ్ ప్లేతో, తల్లిదండ్రులు తమ పిల్లలను ఆటలు ఆడేటపుడు తెలుగు చదవడం, మాట్లాడటం, సాధన చేయడం కోసం ఈపుస్తకాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. తెలుగులో గేమ్స్‌ను ఇష్టపడే వారికోసం పిల్లకు వినోదం అందించడం కోసం పుస్తకాలను తీసుకువచ్చినట్లు తెలిపారు.



అంగన్వాడీ టీచర్ జమయమ్మ మృతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ టీచర్ జమయమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. ఆమె భౌతికకాయాన్ని సిఐటియు ఇబ్రహీంపట్నం కార్యదర్శి మహేష్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. జమయమ్మ మృతికి కొండపల్లి మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరరావు, హెచ్‌పిసియల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు పిచ్చియ్య, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు నిర్మల, బుల్లెమ్మ, కృష్ణకుమారి, అరుణ, సావిత్రి, మరియమ్మ, సువర్చల, బాషా, బాపూజీ, బాబురావు సంతాపం తెలిపారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-వీరులపాడు: జయంతి గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా దొడ్డా వాసు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలు ఆదివారంతో ముగిసాయి. ఈ పోటీలలో వీరులపాడు మొదటి బహుమతి రూ.10,116, రెండవ బహుమతి రూ.8,116, మూడవ బహుమతి రూ.5,116 అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పండుగల సందర్భంగా గ్రామాల్లోని యువత పెడదారి పట్టకుండా గ్రామీణ క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు.



ప్రీ మెచ్యూరిటీ సమస్యలకు ఎల్‌వి ప్రసాద్‌లో చికిత్స

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

రెటినోపతి ఆఫ్ ప్రీ మెచ్యూరిటీ శిశువులకు ప్రభావితం చేసే కళ్లకు సంబంధించిన అంధత్వ వ్యాధికి నగరంలోని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ నందు చికిత్స అందించనున్నట్లు ప్రముఖ రెటినా కన్సల్టెంట్ డక్టర్ దేవిడ్ అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా కొంత మంది శిశువులు పుట్టిన సమయంలో ఆరోగ్యంగానే ఉంటారని, పుట్టిన తరువాత రెండు మూడు వారాలలో కళ్లకు సంబంధించిన సమస్య వస్తుందన్నారు. దీనికి సంబంధించి కంటి వైద్యులు నిర్ధారణ చేసిన తరువాత చికిత్సను అందించనున్నట్లు తెలిపారు.

క్రోమాలో ఫెస్టివల్ ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: టాటా గ్రూపుకు చెందిన క్రోమా ఎలక్ట్రానిక్స్ నందు పండుగల సందర్భంగా ప్రత్యేకంగా ఫెస్టివల్ ఆఫర్లను ప్రారంభించినట్లు సంస్థ ఇన్‌ఛార్జి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు నమ్మకమైన ఎలక్ట్రానిక్స్ వస్తువులను అందించడంలో అగ్రభాగాన ఉన్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌తో పాటు మరెన్నో వాటిపై ఆఫర్లు వర్తిస్తాయని తెలిపారు.

కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం అందజేత



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

సెలూన్ సెంటర్‌కు లైట్లు పెట్టేందుకు ఎలక్ట్రీషియన్ అంబటి పెద్దిరాజు పనిచేస్తుండగా హైటెన్షన్ వైర్లు తగిని ప్రమాదవశాత్తూ మరణించడంతో అతనికి నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ విజయవాడ తూర్పు సిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు ఎ. వెంకటేశ్వరరావు తెలిపారు. కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం అందించాలని కోరినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన యాజమాన్యం బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు నాగమల్లేశ్వరరావు చేతుల మీదుగా రు. 3 లక్షలు కుటుంబ సభ్యులకు అందచేసినట్లు తెలిపారు. మరో రెండు లక్షలు రెండవ విడతగా ఇస్తామని యాజమాన్యం ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, విజయవాడ తూర్పు సిటీ అధ్యక్ష, కార్యదర్శులు వి.బి.రాజు, కోటబాబు, కార్మిక కుటుంబం నాగరాజు, సురేష్, రమేష్, దుర్గారావు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

స్ఫూర్తినిచ్చిన తెలుగు రచయితల మహాసభలు

అనే అంశంపైజరిగిన సదస్సులో వివిధ రంగాలకు చెందిన రచయితలు పెచ్చుమీరుతున్న వాణిజ్య సంస్కృతి పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత గురించి చర్చించారన్నారు. మూడు వేదికలపై సమాంతరంగా 30కిపైగా సదస్సులు, కవి సమ్మేళనాలు, వివిధ సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయన్నారు. జాతీయ ప్రఖ్యాతి పొందిన యువ అష్టావధానులతో అద్భుతావధానం, 15 మంది కవులతో గలల్స్ ముషాయిరా, కళారత్న కె.వి.సత్యనారాయణ బృందం నిర్వహించిన ఆముక్త మాల్యద నృత్య రూపకం, నేక్షిత అనే చిన్నారి చేసిన నృత్య ప్రదర్శన మహాసభల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు. మహాసభలకు సహకరించిన అంతరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని, భవిష్య కార్యాచరణలో మరిన్ని కార్యక్రమాల నిర్వహణకు ఈమహా సభలు స్ఫూర్తిదాయకం కాగలవని నమ్ముతున్నామని తెలిపారు.


బాలారిష్టాలు

ఐదుగురి ఇళ్ల వద్దకు వెళ్లి బాధితుల ఆరోగ్య పరిస్థితులను వైద్యులు పరీక్షించారు. మందులు వినియోగంపై సూచనలు చేశారు. నెలకు ఒక్క రోజు మాత్రమే వైఎస్సార్ విలేజ్ క్లినిక్ వద్దకు వెళ్లి ఫ్యామిలీ డాక్టర్ విధానంలో మంచానికే పరిమితమైన వారికి సేవలందించడానికి కుదురుతోంది. జిల్లా అంతటా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. జిల్లాలో 50 పిహెచ్‌సిలకు గానూ 25 వాహనాలు మాత్రమే ఉన్నాయి. పరిమిత సంఖ్యలోని వాహనాల్లోతోనే 357 హెల్త్ క్లీనిక్‌లలో సేవలందించాల్సి రావడంతో నెలకు ఒకరోజు మాత్రమే విలేజ్ క్లినిక్‌లో నిపుణులైన వైద్యుల సేవలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో పిహెచ్‌సికి ఒక వాహనం ఏర్పాటు చేసి నెలలో కనీసం మూడు రోజులు నిపుణులైన వైద్యులు విలేజ్ క్లినిక్‌లో అందుబాటులో ఉండేటా చూడటంతోపాటు మంచానికి పరిమితమైన వారికి ఆరోగ్య సూచనలు చేయడం ప్రయోజనకరంగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల ప్రజలు అంటున్నారు.

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నగరంలోని పలు చర్చిలలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు అంగరంగత వైభవంగా జరిగాయి. గుణదల మేరిమాత చర్చిలో నగరం నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా పెద్ద సంఖ్యలో రావడంతో మేరిమాత చర్చి ప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది. ప్రత్యేకంగా ప్రార్థనలు చేయడంతో పాటు , క్రీస్తు పుట్టుకను తెలియచేసే సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. బెంజిసర్కిల్ వద్దగల సెయింట్ పాల్స్ కథెడ్రల్ చర్చి వద్ద ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఫాదర్ మువ్వల ప్రసాద్ క్రీస్తు సందేశం అందించడంతో పాటు దివ్యసత్ర్పసాదాన్ని అందచేశారు.



పేరు మార్పుతో చరిత్రహీనులయ్యారు : సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ రూపురేఖలు మార్చడానికి మొండితోక సోదరులకు ఎంత సమయం కావాలని నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య విమర్శించారు.ఆదివారం ఒక ప్రకటనలో అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఏనాడు అడ్డు కాదని, నందిగామ పట్టణ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అడ్డుకోదని తెలిపారు. ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ మొండితోక సోదరులు సీఎం రోడ్డుకు ఎన్టీఆర్ రోడ్డుగా నామకరణం చేసి సంవత్సరకాలం నుంచి ఉన్న రోడ్డుకు పైపై మెరుగులు దిద్ది అభివృద్ధిని తామే చేశామని చెప్పి సంబరాలు చేసుకుంటూ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కలియుగ యుగపురుషుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు ఖ్యాతిని, కీర్తిని ఈనాడు కొత్తగా చెప్పాల్సిన పనిలేదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించిన నాడే చరిత్రహీనులయ్యారని విమర్శించారు. సిఎం రోడ్డు నందిగామ నియోజకవర్గం నాయకుడు దేవినేని వెంకటరమణ హయాంలో జన్మభూమి కార్యక్రమంలో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ రోడ్డును ప్రారంభించారని అన్నారు. విగ్రహాల పేరిట ఎంఎల్ఎ చేస్తున్న రాజకీయం నందిగామ నియోజకవర్గ ప్రజానీకానికి అంతా తెలుసన్నారు.




జిల్లావ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని కృష్ణాజిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తోట్లవల్లూరు : ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని మండల పాస్టర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు వల్లూరు చంద్రశేఖర్ అన్నారు. మరనాత విశ్వాస సమాజ మందిరంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో చర్చిలలో తెల్లవారుజాము నాలుగు గంటలు మొదలుకొని క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. పలుచోట్ల చర్చిలలో సహపంక్తి భోజనాలు జరిగాయి. క్రీస్తు జననాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ కేకులు కట్ చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. **గుడ్లవల్లేరు :** మండలంలోని అన్ని గ్రామాల ప్రార్థనా మందిరాల్లో (క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. గుడివాడ శాసనసభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఆధ్వర్యంలో ప్రతి చర్చికి కేకులను వైయస్సార్ పార్టీ నాయకులు అందజేశారు. వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ వెనిగండ్ల రాముడు ఆధ్వర్యంలో ప్రతి చర్చికి ట్రస్ట్ ప్రతినిధులు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. **హనుమాన్‌జంక్షన్ :** బాపులపాడు మండలంలోని కాకులపాడు గ్రామంలోని చర్చిలకు రాజా వాసిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వాసిరెడ్డి మనోజ్ కుమార్ క్రిస్మస్ సందర్భంగా సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. చర్చిల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు, అభివృద్ధికి తన వంతు సహకారంగా ట్రస్ట్ తరపున విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాస్తి భూపతి, వడ్డిల్లి లక్ష్మి, మూల్పూరి సాయి కళ్యాణి, లంక రమేష్, పలువురు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** గుడివాడ పట్టణంలోని పలు చర్చిలలో బాలయేసు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గీతాలాపనలు చేశారు. శనివారం రాత్రి నుండే ఆర్‌సిఎం చర్చి, స్థానిక ఏలూరు రోడ్డులోని మౌంట్ కార్మెల్ ఆర్‌సిఎం దేవాలయం, కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన్న తేరాజమ్మ ఆర్.సి.ఎం.-2 దేవాలయంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వేలాది మంది పాల్గొన్నారు. రాత్రి 11 గంటల సమయంలో స్థానిక ఏలూరురోడ్డులోని ఆర్‌సిఎం చర్చిలలో ఫాదర్లు గుజ్జుల మైఖేల్, మరియన్న, రవికాంత్‌లు, గుడ్‌మన్‌పేట చర్చిలో విచారగురువు ఎం.లూయిస్, రాయప్ప, కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో సందేశాన్ని అందించారు. క్రీస్తు జనన పశువుల కొట్టం(స్క్రిబ్) ప్రారంభించి ప్రజలకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, సభ్యులు, బేజం సువర్ణరాజు, మెండా కిరణ్, పొంగులేటి జయరాజు, సెబాస్టియన్, క్రీస్తురాజు, భాస్కర్, ఇంటి స్వామిదాస్, వి.జీవరత్నం, విచారణపరిధిలోని సిస్టర్స్, ఉపదేశకులు పాల్గొన్నారు. పట్టణంలోని వాడవాడలా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్‌లోని సిఎస్‌ఐ చర్చిలో, సత్యనారాయణపురంలో ఫుల్‌గాస్పెల్ చర్చిలో అప్పికట్ల జాషువా పెద్దకాల్వసెంటర్‌లోని గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్‌లో పాస్టర్ సజ్జా బర్నబాస్, నాగవరప్పాడులోని రివైవల్ పెంతుకొస్తు మినిస్ట్రీస్, చౌదరిపేటలోని షారోను ప్రార్థనా మందిరం మందపాడులో ఫిలదెల్ఫియ ప్రార్థన మందిరంలో, సీయోను గాస్పెల్ ఫెలోషిప్ చర్చి, పెదఎరుకపాడులోని న్యూలైఫ్ ప్రార్థనా మందిరము, బాపూజీనగర్‌లో సెయింట్ దేవదాసు చర్చి, కార్మికనగర్‌లో బైబుల్ మిషన్ సీయోను ప్రార్థనమందిరం, నాగవరప్పాడులోని క్రీస్తు ప్రేమ సువార్త మందిరం, మందపాడు కొత్తకాలనీలో బేతెస్థ ప్రార్థనా మందిరం, పంచవటీ కాలనీలో నూతన యెరూషలేము ప్రార్థనా మందిరము, పెదఎరుకపాడు ఇమ్మానియేలు చర్చిలో, బిలీవర్స్ ఫెలోషిప్, సిఎస్‌ఐ చర్చిలతో పాటు పట్టణంలోని పలు చర్చిలలో క్రైస్తవ బోధకులు క్రీస్తు జన్మదిన సందేశాన్ని విశ్వాసులు అందించారు. **పెదపారుపూడి :** మండల కేంద్రమైన పెదపారుపూడిలోని రక్షణ సైన్య దేవాలయంలో ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అనంతరం క్రిస్మస్ కేకులు కట్ చేసి మిఠాయిలు, పండ్లు విశ్వాసులకు పంపిణీ చేశారు. క్రీస్తు జననం సర్వమానవా ప్రపంచానికి శాంతిని సమాధాన్ని కలుగజేస్తుందని వాసి బెనర్జీ అన్నారు. మహేశ్వరపురం సి బి సి ఎం సి సంఘంలో ఆ సంఘ సేవకురాలు తిరువీధి కరుణశ్రీ పీటర్ క్రీస్తు జననంపై సందేశం ఇచ్చారు. **గన్నవరం :** గన్నవరం లో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సి ఎస్ ఐ, ఆర్ సి ఎం చర్చిల్లో క్రీస్తు ఆరాధనలు జరిగాయి. తెల్లవారుఝామున ఆరాధనలో పాదర్లు ప్రసంగించారు. చర్చి సిబ్బంది పాల్గొన్నారు. ముస్తాబాద, సూరంపల్లి, చినావుటపల్లి, కేసరపల్లి గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. **మచిలీపట్నం అర్బన్ :** మచిలీపట్నంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పరిశుద్ధ ఆంద్రేయ మహాదేవాలయంలో క్రీస్తు జనన ఆరాధనలు జరిగాయి. తెల్లవారుజామున ఆరాధనలో రెవరెండ్ ఎం.రాజేశ్వర సాల్మన్ ప్రసంగించారు. వైవిపీయువ నాయకుడు పేర్ని కిట్టు క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. సెక్రటరీ శామ్యూల్ మురహరి రావు, కోశాధికారి విల్సన్ జాన్, సుధీర్ దత్, కమలానందు, జోసఫ్ శ్యాంకుమార్, నందేటి సుధీర్, ఆనంద్ బెనర్జీ, చర్చి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. హనీ చర్చిలో ఎం విజయరాజు పాస్టర్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎం. డానియల్ క్రిస్టమస్ కేకును కట్ చేసి ఏసు జననం శుభదినం అని ప్రసంగించారు. మాజీమంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై పి ఇమాన్యుల్, లింగం మోజెస్, వై టి గాబ్రియల్, ఎన్ సత్యనారాయణ, లింగం ఫిలిప్, క్రైస్తవ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** క్రిస్మస్ సందర్భంగా ఇండియా విలేజ్ మినిస్టర్స్ వ్యవస్థాపకులు డాక్టర్ వేములపల్లి సురేష్ వృద్ధులకు నూతన వస్త్రాలు, రగ్గులు బహుకరించారు. పురిటిగడ్డలోని గోల్డెన్ క్యాండిల్ చర్చి లో నిర్వహించిన వేడుకల్లో వేములపల్లి సురేష్ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న 100 మంది పరిచర్యకులకు నూతన వస్త్రాలు బహుకరించారు. **గుడివాడ :** స్థానిక పంపుల చెరువు సమీపంలో నివాసం ఉన్న పేదలకు ఆర్.కె దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) మాట్లాడారు. జనసేన నాయకులు. షేక్ మీరాషరీఫ్, అయ్యప్ప, శాయన నాని, పవన్, చరణ్, నాగసాయి, వీర మహిళలు మేరీషా, కీర్తి, హాసిని, సాయి తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** క్రిస్మస్ పర్వదినాన్ని అవనిగడ్డ మండలంలో క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని కోటగిరి లంక ఆర్సీఎం చర్చి వద్ద ప్రధాన విచారణ గురువు సురేష్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం కేకును కట్ చేసి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు.ఎనిమిదో వార్డు మోదుమూడిలోని ఆర్‌సిఎం చర్చిలో ఫాదర్ సురేష్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దక్షిణ చిరువోలు లంక, కొత్తపేట, వేకనూరు, బందలాయి చెరువు, ఎడ్లలంక, అశ్వరావుపాలెం, పులిగడ్డ ఆర్‌సిఎం చర్చిల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిబిసిఎన్సి బాప్టిస్ట్, బేతేలు, పెంతుకోస్తు ఆలయాల్లో కూడా క్రిస్మస్ వేడుకలను నిర్వహించార. చైల్డ్ హుడ్ గ్రూప్ ఆధ్వర్యంలో అవనిగడ్డలోని పలు చర్చలలో ప్రభుత్వం ఏరియా వైద్యశాల రోగులకు 800 మందికి ఫ్రూట్ జ్యూస్‌లు, రొట్టెలు పంపిణీ చేశారు. చైల్డ్ హుడ్ సంస్థ ప్రతినిధులు మత్తి శ్రీనివాసరావు, దివి లీలాకృష్ణ, కొండవీటి తులసీరావ్, యాసం శోభన్‌బాబు, అన్నపరెడ్డి కృష్ణ, రాజబాబు, అన్నపరెడ్డి పిచ్చయ్య, తుంగల రామదాసు, అలపర్తి గోపాలకృష్ణ, సామర్ల మల్లికార్జునరావు, రేపల్లె అర్జునుడు తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** మండలంలోని లంకపల్లి శివారు అప్పారావుపేటలో ఆడిటర్ తోడేటి కోటేశ్వరావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. తోడేటి కోటేశ్వరావు, తోడేటి ముత్తయ్య కుటుంబ సభ్యులు వృద్ధులు, మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. తాడంకి సిఆర్‌పి బిందు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మేడూరు, ఆగినపర్రు, మంటాడ, తాడంకి, వీరంకిలాకు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సిబిసిఎల్సి చర్చిలో రెవరెండ్ రాజారత్నం, పెంతుకోస్తు, వీరంకి లాకులో వినోదరావు, వీరంకిలాకులో పాస్టర్ డానియల్ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. **కలెక్టరేట్ (కృష్ణా) :** క్రిస్టమస్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మచిలీపట్నం నగరంలో తెలుగు చర్చి, తర్వాత బైపాస్ రోడ్డు చర్చి, నోబుల్ చర్చి, హైని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. టిడిపి సీనియర్ నాయకులు చిట్టూరి యువరాజు, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, బురక బాలాజీ, కొల్లూరి లలిత రాజు, చిన్నం శేఖర్ ,లింగం విజయ్ , పడమట నాగరాజు ,తెలుగు యువత సలీం , పిన్నింటి అయ్యప్ప , వసంతకుమారి గారు,లక్ష్మీ నాంచారమ్మ గారు, కొడాలి మోసే , డి జ్యోతి బాబు తదితరులు పాల్గొన్నారు. పాస్టర్ డానియల్ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా మాట్లాడారు.


గుడివాడలో


గుడ్లవల్లేరులో


తోట్లవల్లూరులో


పెదపారుపూడిలో


గన్నవరంలో


చల్లపల్లిలో



మచిలీపట్నంలో


బాపులపాడు మండలంలో



పమిడిముక్కల మండలంలో


మచిలీపట్నం హైని స్కూలులో

ఆశాజనకంగా షుగర్ వ్యాధి పరిశోధనలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: షుగర్ వ్యాధిపై జరుగుతున్న పరిశోధనల వల్ల ఆశాజనకమైన ఫలితాలు వస్తున్నాయని ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ యలమంచి ఐశ్వర్య తెలిపారు. యలమంచి డయాబెటిస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డయాబేటీస్ ఎండో కాన్ఫరెన్స్ 2022 నిర్వహించారు. బందరు రోడ్ లోని ఓ హోటల్లో జరిగిన ఈ సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది షుగర్ వ్యాధి నిపుణులు, ఎండోక్రైనాలజిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ యలమంచి సదాశివరావు, ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ యలమంచి ఐశ్వర్య మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 ఏళ్లుగా ఈ సదస్సు నిర్వహిస్తూ షుగర్ వ్యాధికి సంబంధించిన ఉత్తమ పరిశోధనలు చేసిన వారికి గోల్డ్ మెడల్ బహూకరిస్తున్నామని తెలిపారు. షుగర్ వ్యాధిపై జరుగుతున్న పరిశోధనలు ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా కత్రిమ ప్రాంక్రియాస్ రూపొందించే విషయంలో విజయం సాధించామని వివరించారు. షుగర్ వ్యాధిని ముందుగానే గుర్తించడం ద్వారా అరికట్టేందుకు అవకాశం ఉందన్నారు. కాగా ఈ సదస్సులో బెంగుళూరుకు చెందిన డాక్టర్ ప్రసన్నకుమార్ కు ఫౌండేషన్ తరపున గోల్డ్ మెడల్ ను అందజేశారు. సదస్సులో డాక్టర్ కష్ణ శేషాద్రి, డాక్టర్ ఎన్‌కె సింగ్, డాక్టర్ షణ్ముగవేలు, డాక్టర్ జైదేవ్, డాక్టర్



నారాయణరావు, డాక్టర్ గీత, డాక్టర్ మైథిలి, డాక్టర్ శ్రీమన్నారాయణ, డాక్టర్ రవి, డాక్టర్ వరుణ్, డాక్టర్ రామ్ కుమార్, డాక్టర్ పీవీ రావు, డాక్టర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులు రావూరి అర్జునరావు మృతి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నాస్తికోద్యమ నాయకులు, గాంధేయవాది గోరా పెద్ద అల్లుడు రావూరి అర్జునరావు (104)



వయోభారంతో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌లోని వారి చిన్న కుమారుడు డాక్టర్ పవర్ నివాసంలో కన్నుమూశారు. గోరా ప్రథమ కుమార్తె రావూరి మనోరమ అర్జునరావు సతీమణి. రావూరి అర్జునరావు, రావూరి మనోరమ మహాత్మాగాంధీతో పాటు సేవాగ్రాం ఆశ్రమంలో రెండు సంవత్సరాలు పాటు ఉన్నారు. వీరి ఆదర్శ వివాహం గాంధీ ఆశ్రమం సేవాగ్రామ్‌లో జరిగింది. గాంధీ చేతులు మీదుగా జరగవలసిన వీరి వివాహం ఆయన హత్యకు గురి కావడంతో ఆనాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో నిర్వహింపబడింది. రావూరి అర్జునరావు గోరాతో స్వాతంత్ర్య సంగ్రామంలోనూ, అనేక సాంఘిక ఉద్యమాలలోనూ కలిసి పనిచేశారు. జీవితాంతం సామాజిక పరివర్తనకు, అంటరానితనం, అసమానతల నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారు. స్వాతంత్ర్యం సంగ్రామంలో జైలుశిక్ష అనుభవించారు. రావూరి అర్జునరావు భౌతిక కాయాన్ని హైదారబాద్ నుండి విజయవాడ నాస్తికేంద్రానికి తీసుకురానున్నారు. సోమవారం విజయవాడలో అంత్యక్రియలు జరుగనన్నాయి. పలువరు ప్రముఖులు అర్జునరావు మృతికి సంతాపం తెలిపారు.



150 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-కంచికచర్ల: స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన గల శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం (రోశయ్య గారి బట్టల షాప్) 56 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. షాపు ఆవరణలో నందిగామ కు చెందిన ఐ కాన్ కేర్ ఆసుపత్రి వైద్యులు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షాపు నిర్వాహకులు మండల సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పదో రోజుకు దీక్షలు

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు మండల కేంద్రం మార్పుకు వ్యతిరేకంగా పది రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం గ్రామానికి చెందిన పలువురు నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షకు వట్టికొండ చంద్రమోహన్ , రమేష్, ఒట్టికొండ పార్థసారథి, కోడూరు పిచ్చేశ్వరరావు, రాధాకృష్ణ తదితరులు సంఘీభావం తెలియజేశారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షలో బాణావతి బదియనాయక్, బాణావతి రామారావు బాణావతి మేఘానాయక్, గురజాల అంజయ్య, పాలపర్తి శ్రీనివాసరావు కూర్చున్నారు.



నందిగామ ప్రధాన రహదారులను విస్తరిస్తాం : ఎమ్మెల్యే


ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో అని రహదారులను విస్తరిస్తామని ఎంఎల్‌ఎ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో 14 మరియు 15 ఆర్థిక సంఘం నిధులు రూ.1.38 కోట్లతో కాలువల నిర్మాణం, బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసుకున్న సిఎం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిగామను అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలనే తలంపుతోనే ముందుకు నడుస్తున్నామన్నారు. అందులో భాగంగానే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, సీఎం రోడ్డు విస్తరణ, గాంధీ జంక్షన్ ఐలాండ్ పనులు చేపట్టామని తెలిపారు. నందిగామ పట్టణ రూపు రేఖలు మార్చి నవ నందిగామగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో నగర



పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం, ఎఇ ఫణి శ్రీనివాస్, ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగనురు కొండారెడ్డి, వైస్ చైర్మన్ నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గరుడసేవ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణం లోని ప్రాచీన దేవాలయమైన రంగనాయక స్వామి వారి ఆలయంలో ఆదివారం గరుడ సేవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్, షరాబు వర్తక సంఘం ప్రతినిధి శ్రీరామ్ సుబ్బారావు, సునీత దంపతుల సహకారంతో గరుడోత్సవం నిర్వహించారు. గర్భాలయంలోని శ్రీదేవి భూదేవి గోదా రంగనాయక స్వామి వాళ్లకు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామి, అమ్మ వారాలను ఉంచి ప్రత్యేక పీఠంపై ఆండాళ్ అమ్మవారిని ఉంచి మేళతాళాల నడుమ గోవింద నామస్మరణలతో గరుడ సేవ నిర్వహించారు. ఆలయ ప్రధాన ధ్వజస్తంభం వద్ద నుండి ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షణగా భక్తుల కోలాటాలు, నృత్యాలతో హరిదాసుల భజనలతో భక్తి శ్రద్ధలతో గరుడోత్సవాన్ని నిర్వహించారు.



దుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ దుర్గమ్మ దర్శనానికి యాత్రికులు ఆదివారం పోటెత్తారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం



కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ అన్ని ఏర్పాట్లను చేశారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీ చక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతికళ్యాణం తదితర సేవల్లో యాత్రికులు పాల్గొన్నారు. దుర్గమ్మ దేవాలయానికి విజయవాడకి చెందిన ఎం.సేతు అనురాగ్, వైష్ణవి కుటుంబ సభ్యులు అలంకారం నిమిత్తం 124 గ్రాములు బరువు గల బంగారు లక్ష్మీ కాసుల హారాన్ని ఇఒను కలిసి విరాళంగా అందజేశారు. అలాగే ఆలయంలో నిత్యాన్నదానానికి పిచ్చయ్య శారీస్ పేరు మీద విజయవాడకు చెందిన మామిళ్ల పిచ్చయ్య రూ.1,01,116 విరాళంగా అందజేశారు.

రూ.5 కోట్ల విలువైన గంజాయి దహనం

ప్రజాశక్తి-కంచికచర్ల: గంజాయి, ఇతర మత్తు పదార్థాలు అమ్మకాలు జరిపే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని విజయవాడ పోలీస్ కమీషనర్ కాంతిరాణా టాటా హెచ్చరించారు. విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో 24 పోలీస్ స్టేషన్‌లలో 700 కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన 5 కోట్ల విలువ చేసే 14 వేల కిలోల గంజాయిని ఆదివారం మండల పరిధిలోని దొనబండ క్రషర్ ఏరియాలో ఖాళీ ప్రదేశం లో దగ్ధం చేశారు.. గంజాయిని తగలబెట్టేందుకు నాలుగు బట్టిలను ఏర్పాటు చేశారు. నందిగామ ఏసిపి జి నాగేశ్వర్ రెడ్డి, రూరల్ సీఐ నాగేంద్ర కుమార్ తోపాటు ఉదయం నుండి దాదాపు 200 మంది పోలీస్ సిబ్బంది ఇదే పనిపై నిమగ్నమయ్యారు. విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా గంజాయి గుట్టలకు నిప్పు పెట్టి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు విజయవాడ కమిషనరేట్ పరిధిలో గంజాయి వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని సత్ఫలితాలు సాధిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా పట్టణ మరియు రూరల్ ప్రదేశాలలోని కళాశాలలో నిర్జన ప్రదేశాలలో గంజాయి వినియోగం పై గత మూడు సంవత్సరాలుగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం 1992 నుండి 24 పోలీస్ స్టేషన్ లలో పట్టుబడిన సుమారు 5 కోట్ల రూపాయల విలువైన గంజాయిని ఈరోజు తగలబెట్టామని మిగిలిన స్టేషన్ లలో పట్టుబడిన గంజాయిని త్వరలోనే దగ్ధం చేస్తామని ఆయన అన్నారు.గంజాయి యువత పట్ల దుష్ప్రభావం చూపుతాయని కావున యువత చెడు వ్యసనాల ద్వారా బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోకూడదని ప్రతి ఒక్కరూ గంజాయి నుండి సమాజాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణా గంజాయి వాడడం వంటి సమాచారం పోలీసులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి మోకా సత్తిబాబు, ట్రాఫిక్ డిసిపి కే శ్రీనివాసరావు, ఏసిపిలు బి రవి కిరణ్, సెంటర్ ఏసీపి భాష, ఏసీపి వివి నాయుడు, నందిగామ సీఐ కే సతీష్, జగ్గయ్యపేట సిఐ , కష్ణలంక సీఐ డి దుర్గారావు, ఇబ్రహీంపట్నం సీఐ శ్రీను, ఎస్సైలు సుబ్రహ్మణ్యం, సోమేశ్వరరావు, రామకష్ణ, సురేష్, పండు దొర, డిప్యూటీ తాసిల్దార్ మేర విఆర్వోలు బ్రహ్మం, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గంజాయిని దహనం చేస్తున్న సిపి